నమస్తే తెలంగాణ
రంగారెడ్డి
15 | హైదరాబాద్, బుధవారం 13 మార్చి 2024 | RANGAREDDY

నేను సీబీఐ..! ఐతే ఏంది.?

సిటీబ్యూరో, మార్చి 12 (నమస్తే తెలంగాణ): 70 ఏళ్ల వృద్ధుడికి తాము ముంబాయి పోలీసుల మంటూ ఒక ఫోన్ కాల్ వచ్చింది. ఫెడెక్స్ కొరియర్ పార్సిల్‌లో 5 పాస్‌పోర్టులు, 3 క్రెడిట్‌కార్డులు, 200 గ్రాముల ఎండీఎంఏ, ఒక ల్యాప్‌టాప్ ఉంది మీ ఆధార్‌కార్డు నంబర్‌ను ముంబాయి కస్టమ్స్‌లో సీజ్ చేశారంటూ మాట్లాడారు. బాధితుడికి ఏమి అర్థం కాలేదు.. మీతో వీడియో కాల్ మాట్లాడాలి స్కైప్ ఉందా అని అడిగారు.. ఆయన స్కైప్ కనెక్ట్ కావడంతోనే పోలీస్ డ్రెస్‌లో మెడలో ఐడీ కార్డు వేసుకొని సీబీఐ అధికారిలా మాట్లాడుతున్నారు. మీ ఆధార్‌కార్డుపై ఐదు బ్యాంకు ఖాతాలు తెరిచారు. మనీలాండరింగ్ జరిగింది. దీనిని లోతుగా దర్యాప్తు జరు పాలి అందుకు రూ.15,38,312 డిపాజిట్ చేయాలి. ఆ డబ్బులు తిరిగి మీకు రిటర్న్ వస్తా యంటూ నమ్మించారు. వాళ్లు చెప్పే మాటలపై అనుమానం వచ్చిన బాధితుడు వెంటనే పోలీసు లకు సమాచారం ఇచ్చాడు. ఇలా డిజిటల్ లాక్ నుంచి తప్పించుకొని సైబర్ నేరగాళ్లకు గట్టిగా బుద్ధి చెప్పాడు. ఇలా ప్రతి ఒక్కరూ ఇలాంటి కాల్స్‌ను అనుమానిస్తూ, సైబర్ నేరగాళ్ల కట్టడికి సహకరించాలని సైబర్‌క్రైమ్ పోలీసులు కోరుతున్నారు.

మూడు మాసాల్లో.. ఆరు అవిశ్వాసాలు



- క్యాంపుల పేరుతో నెలల తరబడి అజ్ఞాతంలోకి నాయకులు..
- ఇలా వస్తున్నారు....అలా వెళ్లిపోతున్నారు
- ప్రజలకు దొరకని ప్రజాప్రతినిధులు..
- కుంటుపడుతున్న అభివృద్ధి.. ఇబ్రహీంపట్నం వైస్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసంతో మరోమారు వేడెక్కిన రాజకీయం

ఇబ్రహీంపట్నం, మార్చి 12 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రోజురోజుకూ రాజకీయ సమీకర ణాలు మారుతున్నాయి. అవిశ్వాసాల పేరుతో ఆయా పార్టీల నాయకులు ఇతర పార్టీల్లోకి జంప్ చేస్తున్నారు. మూడు మాసాల్లో సెగ్మెంట్‌లో ఆరు అవిశ్వాస తీర్మానా లకు తెరలేపారు. క్యాంపుల పేరుతో కౌన్సిలర్లు, డైరెక్టర్లు నెలల తరబడి అజ్ఞాతంలోకి వెళ్తుండడంతో అభివృద్ధి కుంటుపడుతున్నది. ఇప్పటికే ఇబ్రహీంపట్నం మున్సి పల్ చైర్‌పర్సన్‌పై.. ఉప్పరిగూడ సహకార సంఘం అధ్య క్షుడిపై అవిశ్వాసాలు పూర్తయ్యాయి. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్స న్ బలపరీక్షలో విజయం సాధిం చగా.. ఉప్పరిగూడ సహకార సంఘం చైర్మన్ విశ్వాస పరీక్షలో నెగ్గినా కేసు కోర్టులో ఉండడంతో ఫలితాన్ని నిలిపివేశారు. చైర్ పర్సన్‌పై అవిశ్వాసం పెట్టడంతో ఇరు పార్టీలకు చెందిన కౌన్సిలర్లు.. అదేవిధంగా సహకార సంఘం చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసంతో 11 మంది డైరె క్టర్లు నెలరోజులపాటు క్యాంపులకెళ్లారు. అలాగే, ఆది బట్ల మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్ పర్సన్‌పైనా సభ్యులు అవిశ్వాలు పెట్టడంతో ఇరుపార్టీలకు చెందిన వారు.. తుర్కయాంజాల్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, బాటసింగారం సహకార సంఘం చైర్మన్ల పైనా అవిశ్వా సాలు పెట్టగా కౌన్సిలర్లు, డైరెక్టర్లు కూడా క్యాంపుల పేరుతో నెల రోజులపాటు అజ్ఞాతంలోకి వెళ్లారు. మూడు నెలల్లో సెగ్మెంట్‌లో ఆరు అవిశ్వాస తీర్మానా లను సభ్యులు పెట్టారు. తాజాగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌పైనా 16 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టి... సభ్యులు క్యాంపులకు వెళ్లి పోయారు.

ఇలా వచ్చి, అలా వెళ్లిన.. ఇబ్రహీంపట్నం కౌన్సిలర్లు..

ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు ఇలా వచ్చి ..అలా మళ్లీ క్యాంపులకెళ్లారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టడంతో 15 మంది కౌన్సిలర్లు నెలరోజు లపాటు క్యాంపులకెళ్లారు. బలపరీక్ష కంటే ముందే ఇద్దరు కౌన్సిలర్లు చైర్‌పర్స న్ వర్గం వైపు జంప్ కావడంతో అవి శ్వాస తీర్మానం వీగిపోయింది. దీంతో తమ ఇండ్లకు చేరుకున్న కౌన్సిలర్లు పట్టుమని పదిరోజులు కూడా ఉండకుండానే వైస్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టి మళ్లీ క్యాంపులకెళ్లారు. అవిశ్వాసాల పుణ్యామా అంటూ ప్రజాప్రతినిధులంతా క్యాంపుల పేరుతో గోవా, ఇతర పర్యాటక ప్రాంతాల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. దీంతో మున్సిపల్‌లో అభివృద్ధి పనులు జరుగకపోవ డంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

అవిశ్వాసాలతో నాయకుల జేబులకు చిల్లు..

వరుసగా అవిశ్వాసాలు వస్తున్న నేపథ్యంలో క్యాంపులు నిర్వహిస్తుండడంతో ఆశావ హుల జేబులకు చిల్లులు పడుతు న్నాయి. మున్సిపాలిటీలు, సహ కార సంఘాలకు మరో ఏడాది మాత్రమే గడువు ఉన్నా అవిశ్వా సాల విషయంలో మా త్రం ఎవరూ వెనక్కి తగ్గడంలేదు. ఎలాగైనా తమ పదవులను కాపాడుకునేందు కు ప్రస్తుతం ఉన్న నాయకులు ప్రయత్ని స్తుండగా...వారి నుంచి పదవులు చేజిక్కించుకు నేందుకు ఆశావహులు యత్నిస్తున్నారు. దీంతో వారు ఖర్చులకు వెనకాడడం లేదు. ప్రజాప్రతినిధులకు డబ్బులు ఇవ్వడంతోపాటు నెలల తరబడి క్యాంపులు నిర్వహించాల్సి రావడంతో నాయకులపై ఆర్థికంగా భారం పడుతున్నది.

మారుతున్న రాజకీయ సమీకరణాలు..

వరుసగా అవిశ్వాసాలు వస్తున్న నేపథ్యంలో ఏ నాయకుడు ఏ పార్టీలో ఉన్నాడో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అవిశ్వాసాలు అనగానే పార్టీలు పక్కనబెట్టి ప్రజాప్రతినిధులంతా ఏకమవుతున్నారు. అసెంబ్లీ ఎన్ని కల నుంచి నేటి అవిశ్వాసాల వరకు ప్రజాప్రతినిధు లంతా పార్టీలు మారుతూనే ఉన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీతోపాటు ఆదిబట్ల మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ వంటి పరిణామాల నేపథ్యంలో కౌన్సి లర్లు, డైరెక్టర్లు పెద్ద ఎత్తున పార్టీలు మారుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎ స్‌లో చేరిన ప్రజాప్రతినిధులు తిరిగి తమ సొంత పార్టీ ల్లోకి వెళ్లిపోతున్నారు. అలాగే, బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులూ కాంగ్రెస్‌లో చేరుతు న్నారు.



ప్రజా భవన్ ఎదుట దివ్యాదేవరాజన్‌కు తమ గోడు చెప్పుకొంటున్న రైతులు

ప్రజాభవన్‌ను తాకిన రైతుల నిరసన సెగ

- ఫార్మా విలేజ్ వద్దే..వద్దంటున్న అన్నదాతలు..
- రోజురోజుకూ తీవ్రమవుతున్న ఆందోళనలు

బొంరాస్‌పేట, మార్చి 12 : మాకు ఫార్మా విలేజ్ వద్దే..వద్దంటూ అన్నదాతలు చేపట్టిన నిరసన సెగ హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు తాకింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహి స్తున్న కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలంలోని నాలుగుగ్రామాల పరిధిలో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సం కల్పించింది. సర్కారు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రైతులు చేపట్టిన నిరసనలు రోజు రోజుకూ తీవ్రతరమవుతున్నాయి. కొన్ని రోజుల క్రితం అధికారులు హకీంపేట, పోలేపల్లి, లగ చెర్ల, పులిచర్లకుంట తండాల పరిధిలోని అసైన్డ్, పట్టా భూములను పరిశీలించారు. దీంతో అప్ర మత్తమైన రైతులు ఫార్మా విలేజ్ ఏర్పాటు ప్రతి పాదనను వెంటనే విరమించుకోవాలని స్థానిక తహసీల్దార్‌తోపాటు కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రాలను అందించడంతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దుద్యాల మండల కేం ద్రంతోపాటు హకీంపేట గ్రామంలో ధర్నాలు నిర్వహించి తమ నిరస నను తెలుపుతున్నారు. నాలుగు గ్రామాల పరి ధిలోని 1,274 ఎకరాల అసైన్డ్, పట్టా భూ ములో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేస్తే వాయు, నీటి కాలుష్యం ఏర్పడుతుందని, తరతరాలుగా భూములను సాగు చేసుకుని జీవిస్తున్న పేద రైతులు రోడ్డున పడుతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం ఈ నాలుగు గ్రా మాల పరిధిలోని వ్యవసాయ భూములపై రాత్రివేళల్లో డ్రోన్లు తిరుగడంతో ఫార్మా విలేజ్ ఏర్పాటు ఖాయమనే అభిప్రాయం రైతుల్లో బలంగా నాటుకున్నది. అందుకే ఈ ప్రతిపాద నను విరమించుకుంటామని ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకూ వెనుదిరిగి చూడొద్దని తీర్మానించుకున్న రైతులు తమ ఆందోళనను తీవ్రతరం చేశారు. ఇందులో భాగంగానే ఆ నాలుగు గ్రామాలకు చెందిన వందమంది రైతులు మంగళవారం హైదరాబా ద్‌లోని ప్రజాభవన్‌కెళ్లి ఆందోళన చేపట్టారు. ప్రజావాణి ప్రత్యేకాధికారిణి దివ్యాదేవరాజన్‌కు తమ గోడును చెప్పి వినతిపత్రాన్ని అందజే శారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి ఫార్మా విలేజ్ ఏర్పాటు ప్రతిపాదనను ఉపసం హరించుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వా లని వారు కోరుతున్నారు.

గత రెండేళ్లుగా పదో తరగతిలో తగ్గుతూ వస్తున్న రంగారెడ్డి జిల్లా ఫలితం ఈసారైనా 'నూరు శాతం' కార్యాచరణ ఫలించేనా! ఈనెల 18 నుంచి ప్రారంభం జిల్లాలో హాజరుకానున్న 50,946 మంది విద్యార్థులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం

'పది'లమేనా !

రంగారెడ్డి, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : పదోతరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు జిల్లా విద్యాశాఖ ప్రత్యేక కార్యాచ రణ రూపొందించింది. గతేడాది కంటే ఈ ఏట మెరుగైన ఫలితాలను సాధించేలా పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఈనెల 18 నుంచి టెన్త్ పరీ క్షలు ప్రారంభం కానుండగా.. ఉపాధ్యా యులు విద్యార్థులను పూర్తి సన్నద్ధం చేశారు. ఈసారి గతానికి భిన్నంగా ఫలి తాలొస్తాయని వారు స్పష్టం చేస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జ రిగేలా ఇప్పటినుంచే అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు.

తొలిమెట్టులోనే తడబాటు..

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు లాంటి పదోతరగతి పరీక్షల ఫలి తాల్లో రంగా రెడ్డి జిల్లా తడబడుతున్నది. 2015-2019 వరకు ప్రతి ఏటా ఉత్తీర్ణ తా శాతం పెరుగుతూ వచ్చింది. మధ్యలో కరోనా రావడంతో 2020, 2021 సంవత్సరాల్లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులందరినీ పాస్ చేసింది. ఆ తర్వాత 2022 సంవత్సరంలో 90.04 ఉత్తీ ర్ణత శాతాన్ని జిల్లా సాధించగా.. 2023లో ఉత్తీ ర్ణతా శాతం 86.97 శాతానికి తగ్గింది. ఈసారి ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక ప్రణాళికను అమలు చేసినా నవంబర్, డిసెంబర్ నెలల్లో శాసన సభ ఎన్నికల హడావుడి కొనసాగింది. మెరుగైన ఫలితాల సాధన ఉపాధ్యాయులకు సవాల్‌గా మారింది. ఈసారైనా మెరుగైన ఫలి తాలు వస్తాయా? లేదా! అని తల్లిదండ్రుల్లోనూ ఆందోళన నెలకొన్నది.

సెప్టెంబర్ నుంచే ప్రత్యేక తరగతులు..

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా.. గతేడాది సెప్టెంబర్ నుంచే విద్యాశాఖ విద్యా ర్థులకు ప్రత్యేక తరగతులను ప్రారంభించింది. తొలుత ఉదయం వేళల్లో తరగ తులు నిర్వహించగా.. జనవరి నుంచి రెండు పూటలా స్పెషల్ క్లాసులు జరిగా యి. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యా యులు ప్రత్యేక చొరవ చూపారు. సబ్జె క్టుల వారీగా ఉపాధ్యాయులతో స్టూడెంట్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయించా రు. ముఖ్యంగా విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్స్, రోజువారీ టెస్టులు నిర్వహించి మెరుగైన స్థాయికి ఎదిగేలా కృషి చేశారు. స్లిప్ టెస్టులు, ప్రి ఫైనల్ పరీక్షలనూ నిర్వహించారు. ఈ చర్యలతో ఈసారి గతం కంటే మెరుగైన ఫలితాలు వస్తా యన్న ఆశాభావంతో జిల్లా విద్యాశాఖ ఉన్నది.

పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు..

10వ తరగతి పరీక్షలను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ ల అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు జరుగనున్నాయి. జిల్లాలో 237 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించే పరీక్షలకు 50,946 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ప్రశ్నా పత్రాలను 37 పోలీస్ స్టేషన్లలో భద్రపర్చారు. పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్ల నియామకం పూర్తికాగా.. పరీక్షల పర్యవేక్షణ కోసం చీఫ్ సూప రింటెండెంట్లు, మాస్ కాపీయింగ్ జరుగకుండా ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు వంటి వసతులు కల్పిస్తున్నారు. ప్రతి కేంద్రం వద్ద ఏఎ న్ఎం, ఆశ వర్కర్ల తోపాటు అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబా టులో ఉంచుతున్నారు. బందోబస్తును సైతం ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాలకు గంట ముందే విద్యార్థులు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

2015 నుంచి 10వ తరగతిలో జిల్లా ఉత్తీర్ణతాశాతం ఇలా..

సం.	ఉత్తర్ణత శాతం
2015	70.10
2016	82.09
2017	84.68
2018	87.13
2019	92.83
2022	90.04
2023	86.97

ఈసారి మెరుగైన ఫలితాలొస్తాయి

వంద రోజుల కార్యాచర ణను పకడ్బం దీగా అమలు చేశాం. ప్రత్యేక తరగ తులను నిర్వ హించి వెనుక బడిన విద్యా ర్థులపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. స్పెషల్ క్లాసుల్లో విద్యార్థుల సందేహాలను టీచర్లు నివృత్తి చేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించేందుకు టెస్టులు నిర్వమించాం. ఈ ఏడాది గతం కంటే మెరుగైన ఫలితాలొస్తాయి.

-సుశీందర్‌రావు, రంగారెడ్డి డీఈవో



సరిపడా తాగునీరు !

- జలాశయాల్లో తగినంత నీటి నిల్వలు
- అదనపు జలాలకు ఎమర్జెన్సీ పంపింగ్ ఏర్పాట్లు
- ప్రజలెవరూ ఆందోళనకు గురి కావొద్దు: జల మండలి

సిటీబ్యూరో, మార్చి 12(నమస్తే తెలంగాణ): ఈ వేసవిలో హైదరాబాద్ మహా నగర ప్రజల తాగునీటి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని, అందు వల్ల నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండబో వని జల మండలి స్పష్టం చేస్తోంది. ప్రధాన జలాశయా లైన నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. నాగార్జున సాగర్ జలాశయం అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వా యర్ నుంచి కృష్ణా మూడు దశల్లో రోజూ 270 ఎంజీ డీల నీటిని తరలిస్తున్నదని, ఈ లెక్కన నెలకు 1.38 టీఎంసీల నీటిని సరఫరా చేస్తున్నదన్నారు. మంగళ వారం నాటికి సాగర్ నీటి నిల్వ 514.10 అడుగుల మేర ఉన్నదని, ప్రస్తుతం రిజర్వాయర్‌లో డెడ్ స్టోరేజీ లెవల్ పైన 7.60 టీఎంసీల నీటి లభ్యత ఉన్నద న్నారు. ఈ వేసవిలో హైదరాబాద్ నగరానికి తాగునీటి కొరత ఉండదని అధికారులు తెలిపారు. మరోవైపు గోదావరి జలాల కోసం ఎల్లంపల్లి జలాశయంలో డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తరలించేందుకు అత్యవసర పంపింగ్ చేయడానికి అవసరమైన ప్రక్రియ మొదలు పెట్టిందని అధికారులు పేర్కొన్నారు. దీంతో పాటు అవసరాన్ని బట్టి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాల నుంచి అదనపు జలాలను తరలిం చేందుకు సమాయత్తమవుతోందని చెప్పారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో సంతృప్తికరమైన నీటి నిల్వలు ఉన్నాయని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. నగర ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురి కావొద్దని జల మండలి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది.

లక్ష్యానికి మించి..

ప్రభుత్వం మహిళ ల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తున్నది. 'మహి ళలు ఆర్థికంగా ఎదగాలి.. ఆర్థిక స్వావలంబన సాధించాలి..' అన్న లక్ష్యంతో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ను ఏర్పాటు చేసి ప్రతిపటా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను అందజేస్తూ ఆర్థికంగా ఆదు కుంటున్నది. కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకర్లు ఎస్‌హెచ్‌జీలకు లక్ష్యానికి మంచి (100.08శాతం) బ్యాంకు లింకేజీ రుణాలను మంజూరు చేశారు.

- వికారాబాద్ జిల్లాలో ఎస్‌హెచ్‌జీలకు టార్గెట్‌కు మించి బ్యాంకు రుణాలు మంజూరు
- ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.462.29 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు రూ.462.67((100.08%) కోట్ల రుణాలు మంజూరు
- ఒక్కో ఎస్‌హెచ్‌జీకి రూ.5 -రూ.10 లక్షల రుణాలు
- మహిళా సంఘాల బలోపేతమే ధ్యేయంగా ముందుకు..
- జిల్లాలో 657 గ్రామ సంఘాలు, 10,375 స్వయం సహాయక సంఘాలు

వికారాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘా(ఎస్‌హెచ్‌జీ)ల బలోపేతానికి గ్రామీణాభివృద్ధి శాఖ ఎంతో కృషి చేస్తున్నది. సంఘాల వారీగా కాకుండా వ్యక్తిగతంగా మహి ళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీలేని రుణాలతోపాటు స్వల్పకా లిక వడ్డీతో కూడిన రుణాలను మంజూరు చేస్తున్నారు. ఈ రుణాలతో మహిళా సంఘాల సభ్యులు గేదెలు, గొర్రెలు, మేకలను కొనుగోలు చేయడంతోపాటు వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారు. కాగా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్‌హెచ్‌జీలకు నిర్దేశించిన లక్ష్యానికి మించి రుణాలను బ్యాంకర్లు మంజూరు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.462.29 కోట్ల వడ్డీలేని రుణాలను మంజూరు చేయాలని టార్గెట్‌గా పెట్టు కుని ఇప్పటివరకు రూ. 462.67 (100.08శాతం)కోట్ల మేర మంజూరు చేశారు. అదేవిధంగా గతేడాది రూ.450 కోట్ల రుణాలకుగాను రూ.499 కోట్ల రుణాలను బ్యాంకర్లు మంజూరు చేశారు. అయితే జిల్లాలో 657 గ్రామ సంఘాలు, 10, 375 స్వయం సహాయక సంఘాలుండగా అందులో 1.80 లక్షల మంది సభ్యులున్నారు. అంతేకాకుండా రుణాలను సక్రమంగా చెల్లి స్తున్న ఎస్‌హెచ్‌జీలకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు అధిక ప్రాధా న్యమిస్తున్నారు. ఒక్కో స్వయం సహాయక సంఘానికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలిస్తూ వాటి అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. సంఘాల పనితీరును బట్టి పలు సంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.20 లక్షల వరకూ రుణాలను మంజూరు చేస్తున్నారు.

రూ.462.67 కోట్ల రుణాలు మంజూరు..

ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.462.29 కోట్ల వడ్డీలేని రుణాలను మంజూరు చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్న అధికారులు ఇప్పటివరకు రూ.462.67(100. 08 శాతం)కోట్ల మేర మంజూరు చేశారు. అత్యధికంగా బంట్వారం మండలంలో లక్ష్యానికి మించి 131.76 శాతం మేర మంజూరు చేయగా, నవాబుపేటలో 29.57కోట్లు(119%), కోట్‌పల్లిలో 118%, మోమిన్ పేటలో రూ. 35.69కోట్లు (113%), తాండూరులో రూ.29.13కోట్లు(110%), యాలాలలో రూ. 27. 81కోట్లు(115%), పూడూరులో 76.09%, కొడంగ ల్‌లో 100%, మర్పల్లిలో 106%, చౌడాపూర్‌లో 65.12%, కులకచర్లలో రూ.37.02 కోట్లు(107%), బషీరాబాద్‌లో రూ.29.52కోట్లు(101%), దోమలో రూ.29.85 కోట్లు (105 %), పెద్దేముల్‌లో 97.45%, పరిగిలో రూ.25.01కోట్లు(100%), ధారూరు లో 100.36%, వికారాబాద్‌లో 67.31%, బొంరాస్‌పే టలో 26.19 కోట్లు (100.98%), దౌల్తాబాద్ మండ లంలో 66.20% మేర బ్యాంకు లింకేజీ రుణాలను మంజూరు చేశారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మ రో 15 రోజులు గడువున్న దృష్ట్యా జిల్లాలోని అన్ని మండలాల్లోనూ 105 శాతానికిపైగా రుణాలను మంజూరు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. కాగా, 8,794 ఎస్‌హెచ్‌జీలకు రూ.462.67 కోట్ల రుణాలు మంజూరయ్యాయి.

పని చేయని సంఘాలపై ప్రత్యేక దృష్టి..

మరోవైపు జిల్లాలో ఎస్‌పీఏ(పనిచేయని సంఘాలు)లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. రుణాలు తిరిగి చెల్లించడంలో మొండికేసిన సంఘా లకు బ్యాంకు లింకేజీ రుణాలను నిలిపివేశారు. అదేవిధంగా విలేజ్ ఎంటర్ ప్రైజెస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గ్రామీణ మహిళలు వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారు. ప్రతి గ్రామంలోని స్వయం సహాయక సంఘాల్లోని ఆసక్తిగల ముగ్గురు చొప్పున మహిళలను ఎంపిక చేసి, వారికి స్వయం ఉపాధి కల్పనలో కొత్త, కొత్త వ్యాపారాలను ప్రారంభించేం దుకు అవసరమైన నైపుణ్యాన్ని, ఆర్థిక వనరులను విలేజ్ ఎంటర్‌ప్రైజెస్ కార్య క్రమం కింద అధికారులు కల్పిస్తున్నారు. దీంతో జిల్లాలో ఇప్పటివరకు మూడు వేల మంది మహి ళలు వ్యాపారులుగా మారారు. వారు వివిధ వ్యాపారులు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, గ్రామసంఘం నిధుల ద్వారా సుమారు రూ.30 కోట్ల రుణాలు అందజేశారు. విలేజ్ ఎంటర్‌ప్రైజెస్ లోఎంపికైన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వ్యాపారం చేసుకునేందుకు ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష నుంచి రూ.4 లక్షల వరకు రుణా లను మంజూరు చేస్తున్నారు.